ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం । 18 । మార్చి । 2025 । పేజీలు: 5


## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన!



(ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ మార్చ్ 17 మండలంలోని నాగారంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సోమవారం డి ఎల్ పి ఓ సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీవో బషీరుద్దీన్ పరిశీలించారు. నాగారం గ్రామానికి 74 ఇల్లు అయ్యాయని, లబ్ధిదారులు అందరు కూడా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నవీన్, సృజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి సేన ఆధ్వర్యంలో

# క్యాంపస్ టు కెరీర్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 17.** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో క్యాంపస్ టు కెరీర్ సెమీనార్ ను నిర్వహించడం జరిగిందనీ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యంగ్ ఎంట్రీ ప్రీనీయర్ విస్ఫోర్ట్ , ఏబిసి ఎడిటేక్ ఫౌండర్ అండ్ సీఈవో మిస్ దిల్మిత్ చాదా హాజరయ్యారు. ఈ సందర్భంగా దిల్ మీట్ చాదా మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకెళ్లాలని అన్నారు. సమాజంలో చాలా ఉద్యోగ వ్యాపార అవకాశాలు ఉన్నాయనీ, విద్యార్థులు చదువుతోపాటు ఉద్యోగానికి, వ్యాపారానికి సంబంధించిన స్కిల్స్ ఇంప్రూవ్ చేసుకోవాలని సూచించారు. నేటి ప్రపంచంలో ప్రతి అంశం మన చదువు మన నైపుణ్యాలతో ముడిపడి ఉందన్నారు. విద్యార్థులు బాల్యవిహాలను అరికట్టి జీవితంలో సిద్ధపడ్డాకనే విహా జీవితంలోకి వెళ్లాల్సిందిగా కోరారు. ఎంతోమంది మహిళలు వివిధ రంగాల్లో ఉన్నంత స్థానంలో ఉండడం దినికి నిదర్శనం అన్నారు. వరి చదువు వారి నైపుణ్యం సమాజంలో ఉన్న అవకాశాలను వచ్చినయ్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ, కొత్త నైపుణ్యమైన స్కిల్స్ ను నేర్చుకొని ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు. అనంతరం ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో పాల్గొన్న ..మిగతా 2లో

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి

# చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 17.** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, సదరం సర్టిఫికెట్స్, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. సోమవారం ప్రజావాణి లో (145) ఫిర్యాదులు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై ..మిగతా 2లో

# పిఎం శ్రీ మొబైల్ సెంటర్స్, ఎన్ఈపిని తక్షణమే ఉపసంహరించుకోవాలి

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్‌లో రెండు రోజుల ధర్నాను ప్రారంభించిన అంగన్వాడీలు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 17.** ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ పథకాన్ని, మొబైల్ అంగన్వాడి సెంటర్స్ ను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, అంగనవాడి టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వీటి కోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తగిన కేటాయింపులు పెంచాలని కోరుతూ సోమవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం వద్ద గల ధర్నా చౌక్ లో రెండు రోజుల ధర్నాను సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ప్రారంభించారు. దేశంతో పాటు రాష్ట్రంలో ఐసిడిఎస్ ప్రారంభమై 50 సంవత్సరాలు అవుతుందని, ఈ కాలంలో ఐసిడిఎస్ సేవలు అనేక మన్నాళ్ళను పొందడం జరిగిందని, ఐ సి డి ఎస్ ను సంస్థ గతం చేయవలసింది పోయి దానిని నిర్వీర్యం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రభుత్వాలు విరమించుకోవాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కల్పన అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ ను సంస్థాగతం చేయాలని, ఇందులో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ లను పర్మినెంట్ చేయాలని అనేక సంస్థలు, సుప్రీంకోర్టు, గుజరాత్ హైకోర్టు తెలియజేశాయని, ఈ అంశాలను పరిశీలించి సమస్యను పరిష్కారం చేయవలసిన కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నిర్వహించడం లేదన్నారు. పైగా పేద ప్రజలతో పాటు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు నష్టం కలిగించే ఐసిడిఎస్ ప్రైవేటీకరణ నిర్ణయాలు అనేకం చేసిందని, ఇలాంటి పరిస్థితుల్లో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ వ్యతిరేక విధానాలను అమలు చేయాలని చూడటం అన్యాయం అన్నారు. ఐసీడీఎస్ అంగన్వాడీ కేంద్రాలకు పోటీగా 3 - 6 సంవత్సరాల పిల్లలతో పిఎం శ్రీ పథకం కింద ప్రీ ప్రైమరీ ( ఎలిమెంటరీ ) కేంద్రాలను 28 జిల్లాలలో 56 కేంద్రాలను ..మిగతా 2లో





## అసెంబ్లీలో శాసనసభ సమావేశాలు వీక్షించిన యువజన కాంగ్రెస్ నాయకులు

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 17 తెలంగాణ శాసనసభ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో జుక్కల్ నియోజకవర్గానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు సోమవారం ప్రత్యక్షంగా సమావేశాలను వీక్షించారు.చట్టాలు,శాసనాలు రూపొందించే దేవాలయం లాంటి అసెంబ్లీలో నేడు కీలక చర్చలు జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు యువజన కాంగ్రెస్ నాయకులకు శాసన సభ వ్యవస్థ పట్ల,సభ సాంప్రదాయాలు, విలువలు పట్ల అవగాహన కల్పించడానికి, వారిలో స్ఫూర్తి నింపేందుకు నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఈ అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.రాజకీయాల్లో యువతను ప్రోత్సహించి,భవిష్యత్ తరాలకు మంచి నాయకులను అందించాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చొరవ చూపుతూ, తమకు ఈ అవకాశం కల్పించినందుకు యువజన కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,నియోజకవర్గ అధ్యక్షుడు ఇమ్రోజ్, అసెంబ్లీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కామారెడ్డి ఆర్డీఓ వీణ, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి సేన ఆధ్వర్యంలో క్యాంపస్ టు కెరీర్

మొదటి పేజీ తరువాయి...

విద్యార్థులకు మెమొంటెన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ రమేష్ చైతన్య, ఇందర్ దీప్, కళాశాల అధ్యాపకులు జైప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, మీరా, కవిత, శ్రీలత విద్యార్థులు పాల్గొన్నారు.

## రామారెడ్డి మండల తాసిల్దార్ బదిలీ

**రామారెడ్డి మార్చ్ 17 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న సువర్ణ బదిలీపై సోమవారం ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్. ప్రస్తుత స్థానం నుండి డిఏఓ సబ్ కలెక్టర్ బాన్సువాడ డివిజన్ కు బదిలీ అయ్యారు. ప్రస్తుతం నూతన తాసిల్దారుగా ఉమలత నూతన బాధ్యతలు స్వీకరించనున్నారు.


PROCEEDINGS OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE, KAMAREDDY
PRESENT: SRI ASHISH SANGWAN, IAS.

ORDER:

Sl. No. | Name of the Tahsildar | Present place of working | Place of new posting

### పిఎం శ్రీ మొబైల్ సెంటర్స్, ఎన్ఈపినీ

# తక్షణమే ఉపసంహరించుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

ప్రారంభించాలనీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిందన్నారు. ఈ నిర్ణయం ఐసిడిఎస్ను నిర్వీర్యం చేసే చర్యలు తప్ప మరొకటి కాదన్నారు. గత ప్రభుత్వంలో తాము 24 రోజులు సమ్మె చేసిన సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ పార్టీ తమఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాటాల సందర్భంగా ఇచ్చిన హామీలను అంగన్వాడీలకు సుప్రీంకోర్టు, గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పులను వెంటనే అమలు చేయాలని, వీటి పరిష్కారం కోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కేటాయింపులు పెంచాలని కోరుతున్నామన్నారు. తమ ప్రధాన డిమాండ్లైన ప్రతినెలా వేతనం ఒకటవ తేదీన చెల్లించాలని, ఐసిడిఎస్ను నిర్వీర్యం చేసి పీఎం శ్రీ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని, ఆ నిధులను ఐసిడిఎస్ కు కేటాయించాలని, మొబైల్ అంగన్వాడీ సెంటర్స్ ను రద్దుచేసి, ఐసిడిఎస్ సేవలను పాత పద్ధతిలోనే కొనసాగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని అమలు చేసే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన 18, 000 వెల వేతనం పెంచాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. మినీ నుండి మెయిన్ అయిన 4000 మంది అంగన్వాడీ టీచర్లకు 10 నెలల బకాయిలు వెంటనే వేతనాలను వెంటనే చెల్లించాలని, హెల్పర్లను నియమించాలని పేర్కొన్నారు.మంత్రి సీతక్క ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్, టీచర్లకు రెండు లక్షలు పెన్షన్ విఆర్ఏ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీఓ వెంటనే జారీ చేయాలన్నారు. 24 రోజుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. తదితర డిమాండ్లను



పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మరకు రెండు రోజుల ధర్నాను ప్రారంభించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. మద్దతు తెలిపిన మున్సిపల్ కార్మిక సంఘం ( సిఐటియు ) తమ సమస్యల సాధనకు రెండు రోజుల ధర్నాను చేపట్టిన తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కు మున్సిపల్ కార్మిక సంఘం ( సిఐటియు ) జిల్లా అధ్యక్షుడు రాజనర్సు ధర్నా వద్దకు వెళ్లి మద్దతు తెలిపారు.

**మద్దతు తెలిపిన ఐసిడిఎస్పిడి..**

అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ రెండు రోజుల ధర్నాకు ఐసిడిఎస్ పిడి, సిడిపివోలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాబాయ్, బి లక్ష్మి, సునంద, సునీత, దేవ కర్ణ, ఆర్ అనసూయ, సురేఖ, కే యాదమ్మ, విజయ, ఇందిరా, లలిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్బాల్ పోటీలో ఉమ్మడి నిజామాబాద్ ప్రథమ బహుమతి

### జాతీయ స్థాయికి ఎంపిక ఏం. అక్షర

**రామారెడ్డి మార్చ్ 17 (ప్రజా జ్యోతి)** 68వ ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మొదటి బహుమతి రావడం జరిగింది. ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ అన్నారం పాఠశాలకు చెందిన ఏం.అక్షర ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి సెలక్షన్ కావడం జరిగింది. ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం,వ్యాయామ ఉపాధ్యాయుడు చందు, ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలకు వికలాంగుల సంఘీభావం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 17.** గత ఐదు రోజులుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం కోసం, అన్ని కులాల కు సమన్యాయం అందించాలనే ఒక సామాజిక ఉద్యమ లక్ష్యం కోసం సామాజిక ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల నాయకత్వంలో జరుగుతున్న నిరసన దీక్షలకు వికలాంగుల హక్కుల పోరాట సమితి తమ సంపూర్ణ సంఘీభావం తెలియజేయడం జరిగిందనీ జిల్లా అధ్యక్షుడు కోల బాలరాజ గౌడ్ అన్నారు. సమాజం లో ఏలాంటి గుర్తింపు లేని విధంగా ఉన్న వికలాంగులకు సమాజంలో గుర్తింపు, గౌరవం,హక్కుల పోరాటతత్వం నేర్పిన మహానీయుడు మందకృష్ణ మాదిగ అని ఆయన పోరాటం లో త్యాగం లో వికలాంగుల పాత్ర ఉంటుందని గుర్తుచేస్తున్నాం అన్నారు. సామాజిక న్యాయం నేర్పిన, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ కు మద్దతుగా విహెచ్ పిఎస్ నిరసన దీక్షలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఇటీవల వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా



నియమితులైన రామారెడ్డి మండలానికి చెందిన సుజాత ను ఉద్యమ పరంగా ఘనంగా సన్మానించరు. ఈ నిరసన దీక్ష ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ అనుబంధ విభాగాల పక్షాన మహిళా విభాగం నాయకురాలు సట్టిగారి లక్ష్మి, మాదిగ సీనియర్ నాయకులు కొత్తూరు సాయిలు మాదిగ, శైలేష్ మాదిగ పురుషోత్తం ల నిర్వహణలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుజాత, నర్సింహులు, షేక్ హుస్సేన్, లక్ష్మి నర్సయ్య, రాజిరెడ్డి,రాజనర్సు లు వికలాంగుల హక్కుల పోరాట సమితి పక్షాన తమ సంఘీభావం తెలుపుతూ ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష లో పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలిల జిల్లా విస్తృత స్థాయి సమావేశం






**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 17** పిట్లం మండల కేంద్రంలో సివిల్ సప్లై హమాలీల జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం నిర్వహించారు.ఈ సమావేశానికి సివిల్ సప్లై హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ బాలరాజు,ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య హాజరు కావడం జరిగింది.కామారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి ఏడు గోధుమల హమాలీలు పాల్గొనడం జరిగింది. అనంతరం వారి సమస్యల పైన అధ్యక్షత వర్గం బాలరాజు రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి హమలీల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిల్లాలో సొంత గోదాం నిర్మించాలని, మహిళా స్లీపర్స్ లకు కనీస వేతనాలు ఇవ్వాలని, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని అన్నారు.అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సివిల్ సప్లై హమాలీల జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎల్ దశరథ్ రాష్ట్ర నాయకత్వం నియమించినందున కార్మిక సమస్యల పైన నిరంతరం పోరాడిన చేస్తానని ఆయన అన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి పెరిగిన అధికారుల సంఖ్య

# ఇద్దరి నుండి నలుగురుకు చేరిక

## కొందరు అధికారులు డుమ్మా... అధికారుల నిర్లక్ష్యం

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 17** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తుంది. ప్రజావాణి అమల్లో తడబడుతుంది. ఆదరణలో కొట్టుమిట్టాడుతుంది. తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం మొక్కుబడిగా తూతు మంత్రంగా మారుతుంది.కామరెడ్డి జిల్లా పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణికి అధికారులు డుమ్మా... తాసిల్దార్ తో పాటు ఎంపీడీవో ఒక్కరే హాజరు హాజరవుతున్నట్లు. మిగతా శాఖల అధికారులు హాజరు కాకపోయినా అధికారుల చర్యలు కరువు గానే ఉంటాయని శీర్షికతో ప్రజా జ్యోతి దినపత్రికలో గత వారం రోజుల క్రితం ప్రచురితమైన వార్తకు అధికారుల చలనం ప్రారంభమైంది. ఎందుకంటే రెండు శాఖలు హాజరయ్యే అధికారుల సంఖ్య సోమవారం నాడు నాలుగుకు చేరింది.దీనిబట్టి చూస్తే ప్రజావాణిలో అధికారులు పాల్గొనే విధంగా చర్యలు జరుగుతున్నట్లు సమాచారం.అయినా కూడా పూర్తిస్థాయిలో అధికారులు ప్రజావాణిలో పాల్గొనక పోవడం ప్రజా సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయి అధికారులు హాజరయ్యే విధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.తహసిల్దార్ దశరథ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి నాలుగు శాఖలు రెవెన్యూ శాఖ, వైద్య శాఖ,విద్యాశాఖ, మండల పరిషత్ అధికారులు మాత్రమే



హాజరయ్యారు.మిగతా శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. ప్రజా సమస్యలే పరిష్కరించాల్సిన అధికారులే తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. మండలంలో ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు రాకపోవడంతో జిల్లా కేంద్రానికి వెళ్లి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు అందజేస్తున్నట్లు అర్జీదారులు ఆరోపిస్తున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి పూర్తిస్థాయిలో వివిధ శాఖల అధికారులు రావడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. డుమ్మా కొడుతున్న అధికారులపై చర్యలు లేకపోవడం వల్లనే అధికారులు ప్రజావాణిపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజావాణిలో ప్రతి ఒక్క శాఖ పాల్గొనాలని ప్రజల సమస్యలను తీర్చాలని కోరుకుంటున్నారు.

# శాసనసభలో త్రిలింగ రామేశ్వరుడి ఖ్యాతిని చాటిన ఎమ్మెల్యే



**నాగిరెడ్డిపేట్,మార్చి17(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో గల పురాతన మహిమాన్విత శైవ క్షేత్రమైన తాండూరు త్రిలింగ రామేశ్వరుడి ఖ్యాతి రాష్ట్రం నలుమూలలలో ప్రతిధ్వనించే విధంగా శాసనసభలో స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తన గళాన్ని సోమవారం మరోసారి వినిపించారు. ఈ సందర్భంగా సుమారు 1000 సంవత్సరాల క్రితం కాకతీయ,చాళుక్య రాజలచే నిర్మింపబడి అలనాడు వైభవోపేతంగా వెలుగుంది, ప్రస్తుతం మరుగునపడి శిథిలావస్థలో చేరుకొని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన ఈ దేవాలయం విశ్వఖ్యాతి చెందలేదని అసెంబ్లీలో తెలియజేశారు. తెలంగాణ చరిత్రలో ఓ మైలురాయి అయినటువంటి ఈ దేవాలయంలో ఎన్నో అద్భుతాలు, వింతలు విశేషాలు ,మహిమలు కలిగి ఉన్నాయని రాష్ట్ర టూరిజం పరిధిలోకి తీసుకువచ్చి ఆ స్వామివారి కృపకు రాష్ట్ర ప్రజలందరికీ లభించాలని, ఆ స్వామి మహిమలు తాను ఎన్నో స్వయంగా చూశాననీ అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే పునర్ఘటించారు. ఈ దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని మరొక కాశీగా ఈ దేవాలయం అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అసెంబ్లీలో త్రిలింగ రామేశ్వర ఆలయ ఖ్యాతిని చాటి చెప్పే ప్రయత్నం చేసి,తెలంగాణ రాష్ట్ర టూరిజం పాలసీలో దేవాలయం యొక్క పేరును చేర్చి ఈ ప్రాంత అభివృద్ధికి తన సహాయ శక్తులు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు త్రిలింగ రామేశ్వర ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామస్థులు,మండల నాయకులు,ప్రజా ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# 5 మంది పేకాటరాయలపై కేసు నమోదు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) మార్చి 17.** పాల్వంచ మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయం వద్ద కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు వెళ్లి చూడగా అక్కడ ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా సోమవారం వారిని పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగింది. వారి వద్ద నుండి 3338/- రూపాయలు, 4 సెల్ ఫోన్ లు, 2 బైకులు సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాచారెడ్డి , పాల్వంచ మండల ప్రజలకు ఏమనగా ఎవరైనా పేకాట ఆడితే కఠిన చర్య తీసుకోబడును. అదేవిధంగా ఎవరైనా పేకాట ఆడితే 100 డయల్ కి కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# జిల్లాలో పలువురు తహశీల్దార్ల బదిలీలు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 17.** కామారెడ్డి జిల్లాలో 15 మంది తహశీల్దార్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సురేష్ బిచ్కుంద నుంచి రాజంపేటకు, రేణుక చౌహాన్ డోంగ్లి నుంచి లింగంపేటకు, హిమబిందు జుక్కల్ నుంచి పాల్వంచకు, వేణుగోపాల్ పిట్లం నుంచి బిచ్కుందకు, మహేందర్ కుమార్ ఎల్లారెడ్డి నుంచి జుక్కల్‌కు రాజా నరేందర్ గౌడ్ లింగంపేట్ నుంచి డోంగ్లికి, సతీష్ రెడ్డి గాంధారి నుంచి మాచారెడ్డికి, అనిల్ కుమార్ రాజంపేట నుంచి పిట్లంకు, సువర్ణ రామారెడ్డి నుంచి డీఏవో సబ్ కలెక్టర్ బాన్సువాడకు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. శ్వేత మాచారెడ్డి నుంచి గాంధారికి, జయంత్ రెడ్డి పాల్వంచ నుంచి కలెక్టరేట్‌కు, విజయ్ కుమార్ బాన్సువాడ సబ్ కలెక్టర్ ఆఫీస్ నుంచి కలెక్టరేట్‌కు, ప్రేమ్ కుమార్ ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయం నుంచి కలెక్టరేట్‌కు, సరళభాయి కలెక్టరేట్ సూపరింటెండెంట్ నుంచి ఎల్లారెడ్డి తహశీల్దార్‌గా, ఉమలత కలెక్టరేట్ నుంచి రామారెడ్డికి బదిలీ అయ్యారు.



## ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసికి ఘన సన్మానం

**రామారెడ్డి మార్చ్ 17( ప్రజా జ్యోతి)** సదాశివ నగర్ మండలం మల్లుపేట గ్రామస్తులు మాజీ మండల జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ని సోమవారం శాలువాతో సన్మానించారు. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లి వచ్చిన సందర్భంగా ఆయన ఇంటికి వెళ్లి కలిశారు. తమ గ్రామంలో ఏర్పడిన పలు సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. తమ గ్రామానికి రావాలని పంటలు ఎండిపోతున్నాయని రైతుల తరఫున అధికారులతో మాట్లాడాలని కొట్లాడాలన్నారు. అందుకు తమ మద్దతు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లుపేట్ గ్రామ రైతు బంధు మాజీ అధ్యక్షుడు హనుమాన్లు,యూత్ నాయకుడు పొన్న గోవర్ధన్, మంచాల పెద్ద ఆశయ్య, లింగర పోయిన నడిపి ఆశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిఏలు, పీఆర్సీ ఇవ్వలేమనడం సమంజసం కాదు

### కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.. యుయస్పిసి డిమాండ్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 17.** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎను, జులై 2023 నుండి అమలు చేయాల్సిన పీఆర్సీని అడగొద్దని, అవి కావాలంటే నెలనెలా జీతాలే ఇవ్వలేమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించటాన్ని సోమవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుయస్పిసి) తీవ్రంగా ఖండించారు. ఉద్యోగులు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని వారికి న్యాయంగా రావాల్సిన బకాయిలను లేదా వారు దాచుకున్న సొమ్మును వారికి తిరిగి చెల్లించాలని మాత్రమే అడుగుతున్నారని యుయస్పిసి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో నిర్దిష్ట గడువుతో పలు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సగం మంది ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మాత్రమే నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వడం మినహా మరే సమస్య పరిష్కారం కాలేదు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలలు సమయమిచ్చామని, ఈ కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, నూతన పథకాలకు వేల కోట్ల రూపాయలు కేటాయించి అమలు చేస్తున్న ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతనాలు, బకాయిలకు డబ్బులు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందనీ, ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో, ప్రజల్లోనూ భాగంగా ఉన్నారు. వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. ఐదు నెలల క్రితం ఉద్యోగ సంఘాల జెఎసి ప్రతినిధులతో జరిపిన సమావేశంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక పరమైన సమస్యలు పరిష్కారం చేస్తామని, ఈ లోగా ఆర్థిక భారం లేని సమస్యలను శాఖలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి స్వయంగా హామీ ఇచ్చారు. మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. కానీ ఇప్పటివరకు ఏ శాఖ ప్రతినిధులతోనూ మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరగలేదు. ఆర్థిక, ఆర్థికేతర అనే తేడా లేకుండా ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని యుయస్పిసి ఆరోపించింది. ఈ ధోరణి ప్రభుత్వానికి మంచిది కాదని, సాధారణ ఉద్యోగుల్లో నెలకొన్న అసంతృప్తి తీవ్రమై పోరాటానికి దారితీసే అవకాశం ఉందని. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే పరిష్కరించాలని యుయస్పిసి డిమాండ్ చేసింది.

### అర్హత కలిగిన నిరుపేద లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి

# సిద్ధంగా ఉంటే వెంటనే మార్కవుట్ ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 17.** సోమవారం కలెక్టరేట్ నుండి పలు శాఖల అధికారులతో కలిసి ఆర్డీఓ లు, సబ్ కలెక్టర్ లతో, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, ఎపిఓ లు, పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్లు, ఎల్.ఆర్.ఎస్., పన్నుల వసూళ్లు, త్రాగునీరు, ఉపాధి హామీ పథకం, నర్సరీ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిరుపేద లబ్ధిదారులు సిద్ధంగా ఉంటే మార్క్ అవుట్ వెంటనే ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో మాడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికే ప్రారంభం చేయడం జరిగిందని, వాటి నిర్మాణాలు వెంటనే పూర్తిచేయాలన్నారు. లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్దీకరణకు ఈ నెల 31 నాటికి 25 శాతం రెబెటు ఉన్నందున దరఖాస్తుదారులు నెలాఖరు లోగా చెల్లించుటకు దరఖాస్తుదారులు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఆర్డీఓ లు, సబ్ కలెక్టర్ లు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసి పోతున్నందున ప్రాపర్టీ టాక్స్ వంద శాతం వసూలు చేయాలనీ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరం మేరకు అద్దె బోర్లు నుండి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని తెలిపారు. ప్రతీ రోజూ త్రాగునీటి సమస్యలపై వ్యతిరేక వార్తలు రావడం జరుగుతున్నదని, అట్టి వార్తలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు అయి ప్రారంభించని పనులను రద్దు చేసి, వాటు స్థానంలో సి.సి. రోడ్డు పనుల చేపట్టాలని ఆదేశించడం జరిగిందని, అట్టి సీసీ రోడ్డు పనులు ఈ నెలాఖరు లోగా పూర్తిచేయాలని అన్నారు. కూలీల సంఖ్య పెంచాలని, పనులు జరిగే ప్రాంతంలో నీడ, త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నర్సరీల్లో పెంచే మొక్కల జర్మినేషన్ వంద శాతం పూర్తిచేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, హౌసింగ్ పి.డి. విజయాపాల్ రెడ్డి, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం బెల్టు దుకాణాలు మూసి వేయించాలి

### పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందచేసిన గ్రామస్తులు




**నాగిరెడ్డిపేట్, మార్చి17 (ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తూమ్మెద గ్రామంలోమద్యం బెల్టు దుకాణాలతో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందని, తక్షణం వాటిని మూసివేయాలని గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి సోమవారం పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎనిమిది మంది మద్యం బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామున 4గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు వీటిని నిర్వహిస్తుండటంతో మద్యం మత్తులో ఇంటికి వచ్చి మహిళలను దుర్భాషలాడుతూన్నరన్నారు. కొందరు మద్యం మత్తులో వీధుల్లో తిరుగుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, మహిళలను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో మద్యం అమ్మడం వల్ల ప్రభుత్వ కార్యాలయాల్లో దేవాలయాలు విచ్చలడిగా మద్యం సీసాలు ప్రదర్శిస్తున్నాయని యువకులు మద్యం మత్తులో చిల్లర దొంగతనాలతో పాటు వారి ఇంట్లో కూడా దొంగతనాలకు పాల్పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో గ్రామపెద్దలు,గ్రామ సంఘాలు, యువజన సంఘాలు సోమవారం సమావేశమై మద్యం బెల్టు దుకాణాలు మూసి వేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేషనల్ ఫుట్బాల్ సెలక్షన్‌కు శ్రీరామ్ ఎంపిక

**రామారెడ్డి మార్చ్ 17 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన విద్యార్థి సుప్పని శ్రీరామ్, రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ 2024-25 ఫుట్ బాల్ అండర్ (14) విభాగంలో వ్యాయమ ఉపాధ్యాయుడు తన్నీరు వేణు ఆధ్వర్యంలో పాల్గొని తెలంగాణ స్టేట్ నుండి నేషనల్ ఫుట్బాల్ క్రీడకు సెలక్షన్ కు సెలెక్ట్ కావడం జరిగింది. ఎంపిక కాబడిన విద్యార్థి తల్లిదండ్రులు ఎస్ఆర్ఆర్ ప్రగతి పాఠశాల ప్రిన్సిపల్ సుప్పని గంగాధర్ పుష్పలత కుమారుడు శ్రీరామ్, అటు విద్యలో ఇటు ఆటల్లో రాణించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.









# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 18** పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని పపనేశ్వర ఆలయం నుండి హైవే రోడ్డు, ఈద్గా దర్గా వరకు సోమవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఆనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండల కేంద్రానికి రూ.30 లక్షలు మంజూరయ్యాయని దాంట్లో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామానికీ అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు నిబద్ధతతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్, శమప్ప పటేల్, సాయిరెడ్డి, హైమద్, పండరి విఠల్, శ్రీనివాస్ గౌడ్, నాగు, రషీద్, జపార్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



**రామారెడ్డి మార్చ్ 17( ప్రజా జ్యోతి)** సదాశివనగర్ మండలం తిరుమన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ సోదరుని పిల్లలకు పుట్టు పంచలు కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి రామారెడ్డి, సదాశినగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు సదాశివ నగర్ సింగిల్ విండో చైర్మన్ కమలాకర్ రావు తోపాటు పలువురు బారాస నాయకులు పాల్గొని పిల్లలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ టీచర్ యూనియన్ అధ్యక్షుడు గాదారి రాజిరెడ్డి,సదాశివ నగర్ గ్రామ కమిటీ మాజీ పార్టీ అధ్యక్షుడు కోతి బాల్ రెడ్డి, అమర్ల బండ మాజీ సర్పంచ్ శంకర్రావు, తిరుమనపల్లి మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, సంగారెడ్డి, దేవేందర్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట) మార్చి 17.** కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం కేంద్రంలో రైతులు సాగుచేసిన పంటలను సోమవారం మండల వ్యవసాయ అధికారి నరేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం అనే దృష్టిలో పెట్టుకొని బోరుబావుల వద్ద ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. రోజురోజుకు బోరు బావుల్లో నీటిమట్టం తగ్గుతుందని పేర్కొన్నారు. రైతులు సాగుచేసిన వరి పంటను పరిశీలించి వారికి పలు సలహాలు సూచనలు అందజేశారు.

# వ్యాయామ ఉపాధ్యాయుడికి అభినందన





**రామారెడ్డి మార్చ్ 17 (ప్రజా జ్యోతి)** ఈనెల 14, 15 ,16 ,తేదీల్లో వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన 68వ ఎస్ జి ఎఫ్ అండర్ 14 గర్ల్స్ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు బాలికల జట్టు ప్రథమ స్థానం రావడం జరిగింది. ఇందుకు సంబంధించిన రామారెడ్డి మండలం అన్నారం గ్రామానికి చెందిన జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుదు చందు ను ఘనంగా నిజాంబాద్ జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ మరియు కామారెడ్డి జిల్లా ఎస్ జి ఎఫ్, సెక్రెటరీ క్రీడాకారులను మరియు కోచ్ చంద్రయ్యను అభినందించడం జరిగింది.